- జూన్ నుంచి ఏటీఎం ద్వారా పీఎఫ్ విత్‌డ్రా
- మీడియా క్రమబద్ధీకరణకు కొత్త కౌన్సిల్
- చేయని నేరానికి 55 ఏండ్ల జైలు శిక్ష
- ముగ్గురు మావోయిస్టుల ఎన్‌కౌంటర్
- రోబోటిక్‌తో సర్జరీతో నిమ్స్‌లో కిడ్నీ మార్పిడి

-లోపలి పేజీల్లో...



# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA



నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



బుధవారం WEDNESDAY 26.3.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 14+8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 270 ‖ వెల (Price) రూ.6.50 | ద్వాదశి

బుధవారం, సూర్యోదయం: 6-15, సూర్యాస్తమయం: 6-28. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర ఋతువు ఫాల్గుణ మాసం కృష్ణ పక్షం తిథి: ద్వాదశి రాత్రి 1-43 వరకు. నక్షత్రం: ధనిష్ఠ రాత్రి 2-29 వరకు. వర్జ్యం: ఉదయం 7-35 నుంచి ఉదయం 9-06 వరకు. రాహుకాలం: పగలు 12-21 నుంచి పగలు 1-53 వరకు. దుర్ముహూర్తం: పగలు 11-57 నుంచి పగలు 12-46 వరకు. అమృతకాలం: సాయంత్రం 4-40 నుంచి సాయంత్రం 6-10 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## తెలంగాణలో మరణమృదంగం

ఊరికో దారుణం.. పూటకో విషాదం! కాంగ్రెస్ పాలనలో అన్ని రంగాలు అతలాకుతలమవుతున్నాయి. హామీల మాయలో దగాపడిన వర్గాలు అనేకం. ఉమ్మడి పాలన నాటి సాగు సంక్షోభ స్థితి రాష్ట్రంలో మళ్లీ మొదలైంది. రైతు ఆత్మహత్యల వార్తల్లేని రోజు లేకుండా పోయింది. ఉచితబస్సు ఉపాధి మీద దెబ్బకొడితే ఆటోడ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. సిరిసిల్ల మళ్లీ ఉరిసిల్లగా మారింది. మరో చేనేత కార్మికుడు తనువు చాలించాడు. నీటి ఇక్కట్లు, కరెంటు కష్టాల మధ్య రిపేరుకు దిగి విద్యుత్తు షాక్‌తో మరో రైతన్న మృత్యువాత పడ్డాడు. బెట్టింగ్ యాప్‌ల మోజులో అప్పులపాలై ఓ యువకుడు రైలు కింద పడి ప్రాణం తీసుకున్నాడు. ఇదీ ఇప్పుడు తెలంగాణ! నిరాశ, నిస్తేజం నిండిన ఆత్మహత్యల కోన!

› 6



### పత్తి రైతు బలవన్మరణం

- దిగుబడి లేక, రుణభారం మోయలేక..
- పొలంలో గడ్డిమందు తాగిన కుమార్
- వికారాబాద్ జిల్లాలో విషాదం



### కర్షకుడికి కరెంట్ కాటు

- లైన్ రిపేరు చేస్తూ మృత్యువాత
- సబ్‌స్టేషన్ వద్ద రైతుల ఆందోళన
- కామారెడ్డి జిల్లా గాంధారిలో ఘటన



### తనువు చాలించిన మరో నేతన్న

- ఉపాధి లేక రోడ్డునపాలైన కుటుంబం
- యాసిడ్ తాగి రాజు బలవన్మరణం
- సిరిసిల్లలో ఆగని ఆత్మహత్యలు



### ఆటోడ్రైవర్ ఆత్మహత్య

- గిరాకీ లేక .. అప్పులు భరించలేక..
- ఇంట్లో ఉరేసుకుని కార్మికుడి మృతి
- మహబూబాబాద్ జిల్లాలో విషాదం



### బెట్టింగ్‌కు యువకుడి బలి

- లక్ష పోగొట్టుకుని మనస్తాపం
- రైలు కింద పడి ఆత్మహత్య
- గుండ్లపోచంపల్లిలో ఘటన

**తడకల కిందే తలదాచుకుంటూ..**

నారాయణపేట జిల్లా కొల్లూరుకు చెందిన ఈమె పాపనోళ్ల నీలమ్మ. గ్రామసభలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుగా నీలమ్మను ఎంపిక చేశారు అధికారులు. సీఎం జనవరి 26న గ్యారెంటీగా పథకం ప్రారంభిస్తారని చెప్పిన అధికారులు.. ఇల్లు కట్టుకోవడానికి జాగ ఖాళీ చేసుకుని రెడీగా ఉండాలని సూచించారు. దీంతో ఏండ్ల నాటి రేకుల ఇంటిని కూలగొట్టుకున్నది నీలమ్మ. రెండు నెలలు దాటింది. అధికారులు అటువైపు కన్నెత్తి చూడటంలేదు. ఇప్పుడు ఇలా తడకల కింద ఆ కుటుంబం తలదాచుకుంటున్నది.



# పైపైనే 'పైలట్'!

## ఎంపిక చేసిన గ్రామాల్లోనూ పథకాల అమలు 100% అబద్ధం

## సీఎం, మంత్రుల నియోజకవర్గాల్లోనూ ఎక్కడి గొంగళి అక్కడే

- 2 నెలలు గడిచినా ప్రొసీడింగ్స్‌కే పరిమితం
- రిపబ్లిక్ డే రోజున 4 పథకాల ప్రారంభం
- వందశాతం అమలు చేస్తామంటూ గొప్పలు
- జాడలేని రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు
- పైలట్ గ్రామాల్లో అందని ఆత్మీయ భరోసా › 12

హడావుడి హామీలు, ఆర్భాటపు ప్రకటనలే తప్ప ప్రభుత్వ పథకాలు పూర్తి స్థాయిలో ఆచరణలోకి రావడం లేదు. ఆరు గ్యారెంటీల్లో భాగంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీ య భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇంది రమ్మ ఇండ్లు.. ఈ నాలుగు పథకాలను తక్షణం ప్రజల ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం చేసిన ప్రయత్నం ఆరంభ శూరత్వంగానే మిగిలి పోయింది. మండలానికో పైలట్ గ్రామాన్ని ఎంపిక చేసి, ఆ పల్లెల్లో నాలుగు పథకాలను వందశాతం అమలు చేస్తామన్నప్పటికీ.. రెండు నెలలు దాటినా ఆ పథకాలు ఇంకా ప్రొసీడింగ్స్ దశను దాటలేదు. సీఎం సొంత నియోజకవర్గంలోని చంద్రవంచ మొదలుకొని మంత్రుల సెగ్మెంట్లలోని పైలట్ గ్రామాల వరకు అన్నిచోట్లా ఒకే స్థితి! ఎక్కడి వేసిన గొంగళి అక్కడే ఉన్న పరిస్థితి!

# ఎగుమతి.. అధోగతి!


## చారిత్రక కనిష్ఠ స్థాయికి భారత ఎగుమతులు

## 1948 నాటి కంటే దిగువకు దేశీయ వాటా

- స్వాతంత్ర్య కాలం నాటికే 2.2 శాతం.. ఇప్పుడు కేవలం 1.6 శాతమే!
- బీజేపీ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్లే ఈ ఎగుమతుల పతనం
- ఈ ఆర్థిక సంవత్సరంలోనే దేశవ్యాప్తంగా 35,567 కంపెనీలు మూత
- మోదీ 'మేకిన్ ఇండియా' జోక్‌గా మారిందంటూ విమర్శల వెల్లువ

*అచ్ఛేదిన్ తీసుకొస్తామంటూ పదకొండేండ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ.. తన అనాలోచిత నిర్ణయాలతో అన్ని రంగాలనూ అస్తవ్యస్తం చేసింది. రూపాయి పతనం కనిష్ఠ స్థాయికి చేరుకోగా, ఇప్పుడు ఎగుమతుల్లోనూ దేశం అట్టడుగునకు దిగజారింది.* › 7

*స్వాతంత్ర్య కాలం నాటికి అంతర్జాతీయ ఎగుమతుల్లో దేశ వాటా 2.2 శాతంగా ఉండగా, ప్రస్తుతం అంతకన్నా తక్కువ 1.6 శాతం నమోదైంది. ఏడున్నర దశాబ్దాల కిందటితో పోల్చిచూస్తే దేశీయ ఎగుమతులు దారుణంగా పతనమవడం గమనార్హం.*




## సుంకాలపై వెనుకంజ

- ట్రంప్ టారిఫ్ బెదిరింపులకు తలొగ్గిన మోదీ సర్కారు!
- దిగుమతులపై సుంకాలను తగ్గించే యోచనలో ప్రభుత్వం
- రేపో మాపో కేంద్రం ప్రకటన
- సమీపిస్తున్న ఏప్రిల్ 2 గడువు › 7



## ఉల్లి రైతుల అరిగోస

- దిగుబడి పెరిగినా దక్కని లాభం
- ఎగుమతులపై సుంకాలే కారణం › 7
- మోదీ సర్కారుపై రైతుల ఆగ్రహం
- ఎట్టకేలకు దిగొచ్చిన కేంద్ర ప్రభుత్వం
- వచ్చే నెల 1 నుంచి ఆంక్షల ఎత్తివేత

## గోల్డ్ బాండ్ల గుదిబండ!


- కేంద్రం అవగాహనా లోపం ఫలితం
- బంగారం ధర అంచనాలో వైఫల్యం
- గుదిబండగా సావరిన్ గోల్డ్ బాండ్స్
- ఖజానాపై 1.12 లక్షల కోట్ల భారం
- రిస్క్‌లో రిజర్వ్ బ్యాంక్ హామీ › 8

### టన్నెల్‌లో మరో మృతదేహం వెలికితీత

- ఎస్‌ఎల్‌బీసీలో 33 రోజుల అన్వేషణ తర్వాత గుర్తింపు
- యూపీకి చెందిన ఇంజినీర్ మనోజ్‌గా నిర్ధారణ
- మిగిలిన ఆరుగురి ఆచూకీ కోసం సహాయచర్యలు › 6

### స్పీకర్ సార్.. మీ వ్యాఖ్యలు బాధించాయి

- అసెంబ్లీలో ఆవేదన వ్యక్తంచేసిన ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి › 5
- ఉపసంహరించుకుంటున్నట్టు ప్రకటించిన శాసనసభాపతి








## బాబా సాహెబ్‌కు ఎన్నాళ్లీ బంధనం?



తెలంగాణ రాకముందు సాంస్కృతిక పునరుజ్జీవం కోసం కొట్లాడిన కేసీఆర్.. వచ్చిన తర్వాత మన భాష, యాస, సంస్కృతికి ప్రాధాన్యం దక్కేందుకు ప్రయత్నించిండ్రు. 550 మంది కళాకారులతో సాంస్కృతిక సారథిని తెచ్చిండ్రు. వారిని ప్రభుత్వోద్యోగులుగా గుర్తించి వేతనాలు ఇచ్చిండ్రు. -కేటీఆర్

- భారీ అంబేద్కర్ విగ్రహం వద్ద గేట్లకు తాళాలా?
- దాన్ని టూరిజం సర్క్యూట్‌లో చేర్చలేదెందుకు?
- బీఆర్‌ఎస్ హయాంలో సాంస్కృతిక పునరుజ్జీవం
- తెలంగాణ భాష, యాసకు ప్రాణప్రతిష్ఠ చేసినం
- ఉద్యమ బిడ్డలు, కవులను చట్టసభలకు పంపినం
- ఫార్ములా ఈ-రేస్ రద్దుతోనే టెస్లా వెనక్కి వెళ్లింది
- ప్రభుత్వ తీరును అసెంబ్లీలో ఎండగట్టిన కేటీఆర్

హైదరాబాద్, మార్చి 25 (నమస్తే తెలంగాణ) : 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి ఎందుకు తాళాలు వేశారని? అంబేద్కర్‌ను ఎందుకు బందీగా ఉంచుతున్నారని ప్రభుత్వాన్ని మాజీ మంత్రి కేటీఆర్ నిలదీశారు. ఆ విగ్రహాన్ని టూరిజం సర్క్యూట్‌లో ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు. 'ఏప్రిల్ 14న వివిధ దేశాలు, రాష్ట్రాల నుంచి అంబేద్కరిస్టులు వస్తున్నరు. అప్పుడైనా తెరుస్తారా? ఆ తాళాలు తీస్తరా? ఎందుకు అంబేద్కర్‌ను సంకెళ్లలో పెడుతున్నారో మంత్రి జూపల్లి కృష్ణారావు సూటిగా సమాధానం చెప్పాలి' అంటూ ధ్వజమెత్తారు. మంగళవారం అసెంబ్లీలో పర్యాటక రంగంపై జరిగిన చర్చలో మంత్రి జూపల్లి వ్యాఖ్యలకు ›3వ పేజీలో

## 'అనర్హత' విచారణలో జాప్యమెందుకు?

- పార్టీ ఫిరాయింపుల వార్షికోత్సవం చేసుకుంటున్నారా?
- విచారణ ఆలస్యం చేసే ఎత్తుగడలు వేయొద్దు
- ఫిరాయింపు కేసులో సుప్రీంకోర్టు ఘాటు వ్యాఖ్యలు



హైదరాబాద్, మార్చి 25 (నమస్తే తెలంగాణ): పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవడానికి అసెంబ్లీ స్పీకర్‌కు ఇంకా ఎంత సమయం కావాలని సుప్రీం కోర్టు మరోసారి అసహనం వ్యక్తంచేసింది. తగిన సమయం అంటే వారి పదవీకాలం ముగిసేవరకా? అని ఆగ్రహం వ్యక్తం చేసింది. పార్టీ ఫిరాయింపులు జరిగి ఏడాది దాటిపోయిందని.. 'ఫిరాయింపు వార్షికోత్సవం' చేసుకుంటున్నారా అని ఎద్దేవా చేసింది. తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హతపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై మంగళవారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ నేతృత్వంలోని ధర్మాసనం వాదనలు విన్నది. ఈ సందర్భంగా పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాదులు దామ శేషాద్రి నాయుడు, సీఏ సుందరం వాదనలు వినిపించారు. తెలంగాణ అసెంబ్లీ నిబంధనల ప్రకారం, అనర్హత పిటిషన్ విచారణార్హతను స్పీకర్ పరిశీలించాలని న్యాయవాదులు తెలిపారు. అర్హత లేకుంటే ›2వ పేజీలో



# అప్పుల చిట్టాలో చిట్టచివరన!

**రాష్ట్రాల అప్పుల్లో 24వ స్థానంలో తెలంగాణ**

- ఇన్నేండ్ల తెలంగాణ రుణం రూ.4,42,298 కోట్లే!
- జీఎస్‌డీపీలో రుణ సమీకరణ కేవలం 26.2 శాతం
- తక్కువ రుణాలు తీసుకున్న రాష్ట్రాల్లో 5వ స్థానం
- 15 నెలల కాంగ్రెస్ సర్కార్ అప్పు లక్షన్నర కోట్లు
- లోక్‌సభకు వెల్లడించిన ఆర్థికశాఖ సహాయ మంత్రి
- బీఆర్‌ఎస్ హయాంలో అప్పుల కుప్ప అయ్యిందనే కాంగ్రెస్ ప్రచారం తప్పని మరోసారి తేటతెల్లం

హైదరాబాద్, మార్చి 25 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది మొదలు.. ఇప్పటివరకూ రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని, పూట గడవడమే కష్టంగా ఉన్నదని ప్రచారం చేస్తున్నది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మొదలు మంత్రులు, ఇతర కాంగ్రెస్ నేతలు అనేక వేదికల్లో రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయినట్టు చెప్పుకొచ్చారు. వస్తున్న ఆదాయం అప్పులకు వడ్డీలు కట్టేందుకే సరిపోవడం లేదని దీనికంతటికీ కారణం పదేండ్ల బీఆర్‌ఎస్ పాలన అంటూ నిందలు మోపారు. రాష్ట్రం అప్పు రూ.6 లక్షల కోట్లు అని ఒకరంటే, కాదు రూ.7 లక్షల కోట్లని పోటీలు పడి రుణ మొత్తాన్ని పెంచేశారు. కానీ పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ప్రభుత్వం గణాంకాలతో సహా వాస్తవాలను బయటపెట్టింది. దీంతో బీఆర్‌ఎస్ హయాంలో తెలంగాణ రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్న ఆరోపణలు తప్పని రుజువైంది. అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలో రూ.1.5 లక్షల కోట్ల పైచిలుకు అప్పులు చేసినా కూడా అతి తక్కువ ›2వ పేజీలో

### ఆర్బీఐ నుంచి మరో 1,500 కోట్ల అప్పు

- ఈ-వేలం ద్వారా తీసుకున్న రేవంత్ సర్కారు › 2
- ఈ ఆర్థిక సంవత్సరంలోనే రూ.56,209 కోట్ల రుణం

# బీసీల నడుమ సర్కారు చిచ్చు

- మొదటి నుంచీ కొన్ని వర్గాలకే ప్రోత్సాహం
- ఏకపక్షంగా ఇంటింటి సర్వే, రిజర్వేషన్ల ఫైనల్
- నిబంధనలేవీ పాటించలేదన్న మేధావులు
- 42% రిజర్వేషన్లు చట్టరూపం దాల్చకముందే
- సర్కార్‌కు వంతపాడుతున్న కొన్ని సంఘాలు
- ఆ నాయకులతోనే ప్రభుత్వం మంత్రాంగం
- బీసీలను చీల్చే యత్నంపై విద్యావంతుల ఫైర్

హైదరాబాద్, మార్చి 25 (నమస్తే తెలంగాణ): అమలవుతుందో, లేదో తెల్వని బీసీ బిల్లును అడ్డుగా పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల నడుమ కొత్త చిచ్చురేపింది. ఇంటింటి సర్వే, విద్యా, ఉపాధి, ఉద్యోగ, రాజకీయరంగాల్లో 42% రిజర్వేషన్ కల్పిస్తూ కాంగ్రెస్ సర్కారు తెచ్చిన బిల్లుపైనే ఆ చిచ్చు రాజుకుంటున్నది. ఆయా అంశాల్లో సర్కారు తీరును తప్పుబడుతూ, లోపాలను సవరించాలని బీసీ మేధావివర్గం ఒక వైపు డిమాండ్ చేస్తుండగా, ఇంకా చట్టం ఆచరణలోకి రాకముందే కొన్ని కులసంఘాలు మాత్రం సర్కారుకు వత్తాసు పలుకుతూ జేజేలు కొడుతున్నాయి. ప్రభుత్వ పెద్దల కనుసన్నల్లో మెదులుతూ ప్రాపకం కోసం ఏకంగా విజయోత్సవాలు నిర్వహించేందుకు పూనుకోవడమే కాదు, ఢిల్లీ బాట కూడా పట్టాయి. మొత్తంగా ఇప్పుడిదే విషయమై బీసీ మేధావివర్గాలు, కులసంఘాలు, సామాజికవేత్తలు సైతం రెండుగా ›2వ పేజీలో

### మంత్రివర్గ విస్తరణ ఏప్రిల్ 3న!

- ఇద్దరు మంత్రుల తొలగింపు?
- కొత్తగా ఆరుగురికి అవకాశం? › 6
- రాజగోపాల్‌రెడ్డి, గడ్డం వివేక్, వాకిటి శ్రీహరికి దాదాపు ఖాయం
- రేసులో విజయశాంతి, అమీర్‌అలీఖాన్